RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## యూరియా యాప్‌పై
హర్షం వ్యక్తం చేసిన రైతులు

-2లో



-2లో

## తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :201 | బుధవారం 08 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### కోడై కూస్తున్న అంతర్‌ఆజయీాయ మీడియా



టెహ్రాన్: ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్లు అమెరికా- ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు . కాగా, మోజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు.

# మేం చేస్తున్నదే చెబుతున్నాం..


కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు.



2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది.

- అనుమానముంటే వచ్చి అభివృద్ధిని పరిశీలించుకోవచ్చు
- కేరళ సీఎం విజయన్‌కు రేవంత్‌రెడ్డి సూచన
- ఆయన 120 నెలల పాలన వైఫల్యానికి ప్రతీకని విమర్శ
- కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి


-8లో



-2లో

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

- ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు
- హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు
- మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



- ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ
- పరిగిలో భూములు లాక్కునే యత్నం
- సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

## హరీష్‌రావు అరెస్ట్

- రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా
- ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు
- హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బిఆర్ఎస్ నేతలు
- మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి?: హరీశ్‌రావు

"కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వచ్చేది సింగిల్ డిజిట్ మాత్రమే. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. ప్రతిపక్షాలు కనీసం ప్రశ్నించవద్దని, ధర్నాలకు పోవద్దని అంటున్నారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు, విజిలెన్స్ కేసులు అంటున్నారు. మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?"

హైదరాబాద్:పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుం దని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు

మిగతా 2లో



-8లో

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

- 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ
- ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే
- ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

## రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం

- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా
- బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం
- హరీష్ రావు తదితరుల



హైదరాబాద్: ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు.



-2లో

## ఇక చర్చల్లేవ్..! ద్వారాలు మూసేసిన ఇరాన్

ప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి.

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

- బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల
- నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్



నాగర్ కర్నూల్: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు .కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ

మిగతా 2లో



## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

### పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం

తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.

# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

**పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం**



హైదరాబాద్: తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇక చర్చల్లేవ్..!

## ద్వారాలు మూసేసిన ఇరాన్



హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు ముగుస్తున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాతో జరుగుతున్న శాంతి చర్చలకు ద్వారాలు మూసేసింది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వరంగ మీడియా సంస్థ టెహ్రాన్ టైమ్స్ వెల్లడించింది. "అమెరికాతో ఉన్న అన్ని దౌత్య, పరోక్ష సంభాషణ మార్గాలను ఇరాన్ మూసివేసింది. ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడిని కూడా నిలిపివేసింది" అంటూ టెహ్రాన్ టైమ్స్ 'ఎక్స్' వేదికగా పేర్కొందిట్రంప్ ఇచ్చిన గడువు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 5:30 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 8 గంటలు) ముగియనుంది. అప్పట్లోగా హర్మూజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్కేంద్రాలను నేలమట్టం చేస్తామని ట్రంప్ ఇది వరకే హెచ్చరించారు. తాజాగా ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా.. అమెరికా, దాని మిత్రదేశాలు కూడా తమ దెబ్బ రుచి చూస్తాయని ఇరాన్ పేర్కొంది. ఈ క్రమంలోనే ఈజిప్ట, పాకిస్థాన్, తుర్కియే మధ్యవర్తిత్వంలో ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చలకు ముగింపు పలికింది. శాంతి చర్చల్లో భాగంగా 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తీసుకురాగా ఇప్పటికే ఇరాన్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది.

# రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.

ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.



**రుషికొండ భవనాల వినయోగం**
**ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం**

అమరావతి విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తమ అధ్యయన తుది నివేదికను సిద్ధం చేసింది. సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేశ్ కార్యాలయంలో సబ్ కమిటీ ఐదోసారి భేటీ అయ్యింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా హాజరయ్యారు. గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన మంత్రులు.. పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. ఈ భవనాల నిర్వహణకు తాజ్, అట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా.. వాటికి అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

**కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్**
**అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు**
**ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు**

అమరావతి దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

# ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

విశాఖపట్నం: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వార్తా వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు

# ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

అమరావతి: హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడిగా సీఎం అభివర్ణించారు. సొంతంగా మీడియా సంస్థలను నడుపుతూ.. మీడియాను అడ్డుపెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడుతోన్న వైసీపీ.. తమను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతిపై ఆరోపణలు, దూషణలు చేయడం అసంబద్ధం అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని చంద్రబాబు గుర్తుచేశారు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ రౌడీ సంస్కృతికి నిదర్శనమని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులు, దాడులు, ఒత్తిళ్లకు భయపడ కుండా పత్రికను, ఛానల్‌ను నడుపుతున్నారన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులతో మీడియాను భయపెట్టాలనే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా మహిళల పట్ల, సొంత కుటుంబ సభ్యుల పట్ల వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వ్యవహరించిన తీరును మహిళా సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక.. దాడులు నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.

'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది.

## రాజధానిగా అమరావతి చట్టబద్ధత

**గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం**

అమరావతి: రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి

అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు



హైదరాబాద్:దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

## మరింత పటిష్టంగా కాలేజీ విద్య

అమరావతి:కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్సిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ-స్టక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశంచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం


కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ పక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలని.. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదన్నారు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలని సూచించారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని..

ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని.. ఇలాంటి వాటిని నివారించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళు ,, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్‌రావు అరెస్ట్



దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# గుమ్మడిదల సర్వే నెంబర్ 109 రైతులకు వంద గజాల స్థలం ఇవ్వాల్సిందే..!

- అన్నారం రైతుల భూములు లాక్కుంటే ఉద్యమమే

**పటాన్చెరు,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రైతు ప్రభుత్వం అంటూ ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గుమ్మడిదల, అన్నారం రైతుల విషయంలో పక్షపాత వైఖరిని అవలంబిస్తూ.. వారి పాలిట ఆశనిపాతంగా మారుతోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 109 లో గల 140 మంది రైతులకు సంబంధించిన 160 ఎకరాలను గత సంవత్సరం టీజీఐఐసీ కి ప్రభుత్వం కేటాయించింది. ఆ సమయంలో నష్టపరిహారంతో పాటు 100 గజాల ఇళ్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిన నేటి వరకు అమలుకావడం లేదంటూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మంగళవారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భూములు సేకరించే సమయంలో అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు భూములు కోల్పోయిన 140 మంది రైతులకు 100 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందేనని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం 5 ఎకరాలు సైతం ప్రత్యేకంగా కేటాయించారని రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చించి.. ప్రతి రైతుకి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా అన్నారం పరిధిలోని సర్వేనెంబర్ 261లో 117 మంది పేద రైతులకు సంబంధించిన 117 ఎకరాల అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పై ప్రజలకు అవగాహన

**రామసముద్రం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని కేసీపల్లె గ్రామ పంచాయతీ ఎంబాడీ గ్రామంలో సైబర్, క్రైమ్ నేరాలు, ట్రాఫిక్ పై ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి మంగళవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై ప్రజలతో మాట్లాడుతూ క్రైమ్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ దీరజ్ కునిబలి ఆదేశాలమేరకు గ్రామంలో పర్యటించి గ్రామస్థులతో ముచ్చటించి వివిధ నేరాలపై భద్రత ప్రమాణాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఇంటిలో బంగారం ఎక్కువగా ఉంచుకోకండి బంగారం విపరీతంగా పెరుగుపోవడం వల్ల దొంగ తనాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని, ప్రతి గ్రామ నడిబొడ్డున, ప్రతిఇంటిలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని, మీగ్రామంలో ఎవ్వరైనా అపరచివ్యక్తులు సంచారం చేస్తే అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని,వారిపై అనుమానం వస్తే పోలీసుల కు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజలు హాజరయ్యారు.

# మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం

**నల్లగొండ, ఏప్రిల్ 07,మన సాక్షి'**




పట్టణంలోని ప్రముఖ డాక్టర్ మిట్టపల్లి జనార్ధన్ సువర్ణ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ కెసిజిఎఫ్ నల్గొండ,వాసవి క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో, స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మానసిక వికలాంగులకు అన్నదానం పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ తన 25వ వివాహ వార్షికోత్సవాన్ని విద్యార్థుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి సిబ్బంది వరలక్ష్మి సల్మా రాజు రాజేంద్రప్రసాద్ వాసవి క్లబ్ సభ్యులు మిట్టపల్లి వాత్సవ్ సంతోషిని మురారిశెట్టి శంకర్ నందిని పాల్గొన్నారు.

# స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ



**రామసముద్రం, ఏప్రిల్ 07,మన సాక్షి:**

మండలంలోని స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని మంగళవారం మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా స్వర్ణ గ్రామ సిబ్బంది హాజరును పరిశీలించినారు. అలాగే ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ రకాల సర్వేల ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు. ఆమె పంచాయతీ కార్యదర్శి ముని స్వామి నాయక్ సిబ్బంది తో మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పన్నుల పాత బకాయిలు ఉంటే తక్షణమే వసూళ్లు చేయాలని పంచాయతీ అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపిడిఓ 1అన్నపూర్ణ పంచాయతీ కార్యదర్శి మునిస్వామి నాయక్,స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వరుడి సేవలో ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలిసిన 11 వ శతాబ్దపు మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి సతీమణి మంజుల స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి ఆమెను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో శివాలయం ఉండడం చాలా గొప్ప విషయం అన్నారు. మరకత శివాలయంలో పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. కాలభైరవుడుని దర్శించుకుని, కోరిన కోరికలు తీర్చే రాయి వద్ద రాయిని ఆమె తిప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ శేఖర్, కార్యదర్శి జనార్ధన్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, అర్చకుడు ప్రమోద్ ఉన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**పటాన్చెరు, ఏప్రిల్ 07,మన సాక్షి:**



పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో స్వయంగా అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం తమకు ముఖ్యమని ఆయన హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 07, మన సాక్షి:**



మరకత శ్రీ లక్ష్మీ గణపతిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక కానాజీగూడ మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఈ మేరకు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, విశేష అభిషేకము, తర్పణ హోమాలు, భక్తులచే మహా లింగార్చన, సాయంత్రం శాంతి కళ్యాణం తో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్య నారాయణ శర్మ తెలిపారు. బ్రహ్మోత్సవ హోమాలలో పాల్గొన్న భక్తులకు మరకత గణపతి లాకెట్టు, సిల్వర్ డాలర్, మహా ప్రసాదం ఇవ్వడం జరిగింది అని, హోమాలలో పాల్గొన్న భక్తులకు శుభాభివందనాలు తెలిపారు.

# అంబేద్కర్ జయంతి కరపత్రం ఆవిష్కరణ

**జహీరాబాద్, ఏప్రిల్ 07,మన సాక్షి:**

భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజనులో ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన మానవతావాది కార్మికుల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ భవన్లో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ డి శ్రీనివాస్, కో కన్వీనర్లు డి ఇస్మాలప్ప, రామ్ తీర్థ నరసింహులు, బీ మచ్చేందర్, ట్రెజరర్ డి కృష్ణ, సలహాదారులు మొగులయ్య గౌతం, రామచందర్ భీమ వంశీ, బి నర్సయ్య,ఎల్ జనార్దన్ అనంతరావు, మాదినం అంజయ్య, కే బిచ్చయ్య,డి విటల్, పొట్టుపల్లి బాలరాజ్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో వశిష్ట పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**పటాన్చెరు, ఏప్రిల్ 07,మన సాక్షి :**



పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం డివిజన్ పరిధిలోని విద్యార్థుల ప్రతిభను వెతికి తీయడంలో సైన్స్ ఫెయిర్ ఉపయోగ పడుతుందని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం డివిజన్ వైస్సార్ కాలనీలోని వశిష్ట పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించేందుకు సైన్స్ ఫైయిర్ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతా యని బాల్ రెడ్డి విద్యార్థులకు చెప్పారు. వశిష్ట పాఠశాల విద్యార్థులు అనేక విభాగాల్లో తయారు చేసిన వివిధ రకాల నమూనాలను పాఠశాల కరెస్పాండంట్ లోకనాధంతో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి పాఠశాల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,గీతాంజలి రోబోటిక్స్ పాఠశాల కరెస్పాండంట్ కృష్ణ కిషోర్,సేంట్ జాన్స్ స్కూల్ కరెస్పాండంట్ శ్రీనివాస్, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ ప్రభుకుమార్,వ్యాస పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి, వశిష్ట పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి, మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సంస్కృతిక ప్రదర్శనలు..!

**కంగ్టి, ఏప్రిల్ 07,మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కంగ్టిలోని జ్ఞాన్ వికాస్ పాఠశాల వార్షికోత్సవం సోమవారం రాత్రి తుర్కవడగాం( ఫంక్షన్ హాల్లో ) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బస్వరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బాపురెడ్డి, ధనరాజ్, ఉపాధ్యాయులు శంకర్, లక్ష్మణ్, శివ, సవిత, కవిత, అంబికా, అఖిల, భువన, అర్చన, శ్రీదేవి, తల్లిదండ్రులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# తడ్కల్ లో రైతుబజార్ వేలం పాట..!



**కంగ్టి, ఏప్రిల్ 07,మన సాక్షి :**

కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో మంగళవారం తైబజార్ వేలం పాట సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు సమక్షంలో నిర్వహించారు. కార్యదర్శి జ్ఞాన్ దేవ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నియమించిన నిబంధనల ప్రకారం తైబజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తైబజార్ వేలం పాట 7 ఏప్రిల్ 2026 నుంచి మార్చి 31 మార్చి 2027 వరకు 12 నెలలా కాల వ్యవధికి గాను 2లక్ష 66 వేలకు రెడ్డి హన్మండ్లు కైవసం చేసుకోవడం జరిగింది. తైబజార్ వేలం పాటలో మొత్తం ఏడుగురు మంది వేలం పాట పాడారు. కుమ్మరి తులసి రామ్, రెడ్డి హనుమాన్లు మధ్య నువ్వా నేనా అనే విధంగా వేలంపాట సాగింది. చివరకు రెడ్డి హనుమాన్లు కైవాసం చేసుకోవడం జరిగిందని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెద్ద హనుమంత్ రెడ్డి, దత్తు సెట్ బాలప్ప, డాక్టర్ హమీద్, సత్యనారాయణ,మనోహర్ బ్రహ్మానంద రెడ్డి, కృష్ణారెడ్డి, కాపార్తి ఆంజనేయులు,రమేష్ గౌడ్, గ్రామ ప్రజలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సంపద తయారీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**రామసముద్రం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మండలంలోని కె సిపల్లె గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతీఫ్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేసారు. గ్రామ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును తనిఖీ చేసి వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్మికులతో మాట్లాడుతూ పై అధికారులు ఐ వి ఆర్ఎస్ ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు ఒకటి నొక్కాలని దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపిడివో లతీఫ్ ఖాన్, పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య,స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# రామసముద్రం ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి బదిలీ

**రామసముద్రం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి బదిలీ అయ్యారు. మంగళవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ దీరజ్ కునిబిల్లి ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి తం బళ్లపల్లె నియోజకవర్గం మొలకలచెరువు పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు. కడప పోలీస్ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మండలానికి హృషికేశవ రెడ్డి బదిలీ పై రానున్నారు. ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాకు సహాయ సహకారాలు అందించిన సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాపై మీరు చూపిన ఆదర అభిమానాన్ని మరువనన్నారు.

# వృద్ధురాలిని కాపాడిన క్షేత్రస్థాయి అధికారి..!

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 07, మన సాక్షి :**



నారాయణపేట జిల్లా కేంద్రంలో గురిముల్లా సత్యమ్మ భర్త గోపాల్ రెడ్డి అనే వృద్ధ రాలు రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్నట్లు గమనించిన స్థానిక ట్రాఫిక్ పోలీస్ ఎస్సై ఆమెను సురక్షితంగా మంగళ వారం ఆర్డీఓ కార్యాలయానికి తీసుకువెళ్లారు. ఆర్డీఓ వృద్ధురాలి వివరాలు తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయి అధికారి సాయికి సమాచారం అందించారు. అనంతరం ఆర్డీఓ ఆదేశాల మేరకు వృద్ధురాలిని వయోవృద్ధుల ఆశ్ర మంలో తాత్కాలికంగా చేర్పించారు. వృద్ధురాలికి కుమారుడు ఉన్నట్లు తెలిసినందున ఆయనను పిలిపించి తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రుల ను చూసుకోవాలని సూచించారు. అవసరమైతే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ హెచ్చరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడు తూ అనాధగా లేదా సహా యం అవసరమైన వృద్ధులు ఎక్కడ కనిపించినా వెంటనే మాకు సమాచారం అందిస్తే తగిన సహాయం అందిస్తాము అని తెలిపారు.

# టీపీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**ఆమనగల్లు, ఏప్రిల్ 07, మన సాక్షి:**



పట్టణ కేంద్రంలోని పట్టణ మున్సిపాలిటీలో నాగర్ కర్నూల్ కార్యవర్గ సమావేశానికి వెళ్తున్న టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కి మంగళవారం ఆమనగల్లు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. యువజన కాంగ్రెస్ శ్రేణులు శాలువా పోలో బొకేలతో ఘనంగా సత్కరించడం జరిగింది. టిపిసిసి అధ్యక్షుడు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ గురించి కష్టపడుతున్న కార్యకర్తలు వారికి కంటికి రెప్పలా చూసు కుంటామని తెలిపారు. రాబోయే తరాల్లో వారు పార్టీ చేసిన సేవలను గుర్తించి పదవులను నామినేట్ పోస్టులను పార్టీలోవారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**చింతపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో గత వారం రోజుల నుండి జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. గత వారం రోజుల నుండి వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు వివిధ పార్టీల నాయకులు భక్తులు, పాల్గొని వేద పండితులచే స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం, రథోత్సవ కార్యక్రమం, స్వామివారు ఊరేగింపు ఎంతో కన్నుల పండుగ గా ఆలయ కమిటీ నిర్వాహకులు చేపట్టారు. ఈ సంవత్సరం ప్రతి ఏటా వచ్చే భక్తుల కంటే మూడింతలు ఎక్కువగా వచ్చినట్లు కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఈవో బి శేఖర్, శ్రీనివాస్, వేద పండితులు, స్థానిక సర్పంచ్ జంగిటి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమిటీకి దాతల విరాళాలు

**వెల్దండ,ఏప్రిల్ 07,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొరకు దాతలు విరాళాలు అందజేశారు. చల్లపల్లి గ్రామానికి చెందిన బాలాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పడాల వెంకటేష్ రూ. 16116 రూపాయలు, కొమ్ము పర్వతాలు రూ. 10 వేలు, పోలే అంజయ్య రూ.5016 రూపాయలు, పోలె జంగయ్య రూ. 5016 రూపాయలు,పడాల రామస్వామి రూ.5016 రూపాయలు, పకాడి జంగయ్య రూ.2516 రూపాయలు, పకాడి పరమేశ్ రూ. 3016 రూపాయలు, పకాడి అయోధ్య రూ. 3016 రూపాయలు, పోలె రమేష్ రూ. 2500 రూపాయలు, పకాడి చంద్రయ్య రూ. 3016, పకాడి శ్రీరాములు రూ.2016, కొమ్ము మల్లేష్ రూ. 2016, పోలే పద్మ రూ. 2016 రూపాయలు, పడాల పెద్ద వెంకటయ్య రూ. 2016 రూపాయలు, పకాడి వినోద్ కుమార్ రూ. 2016 రూపాయలు, పకాడి కిరణ్ కుమార్ రూ. 3016 రూపాయలు, పకాడి రామకృష్ణ రూ. 3016 , పోలే సునీత రూ. 2016 రూపాయలు, పోలే రంగయ్య రూ. 3016 రూపాయలు, కొమ్ము రవి భార్య మాధవి పేరు మీదుగారూ.3016, పకాడి పోశయ్య రూ. 1016 రూపాయలు, పకడి శానయ్య రూ. 2016 రూపాయలు విరాళం ప్రకటించి, కొంతమంది దాతలు కమిటీ సభ్యులు పడాల వెంకటేష్ కు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పకాడి అంజయ్య, పోలే చక్రవర్తి,పకాడి రామాంజనేయులు, దార్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

**పెన్ పహాడ్, ఏప్రిల్ 07, మన సాక్షి:**



మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి, పెన్ పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకుల ఆధ్వర్యంలో తూముల సురేష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా అన్నదాన కార్యక్రమములు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసినారు. డీజే చప్పుడులతో బాన సంచాలు కాల్చి పూలమాలలతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచి ఒగ్గు రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒగ్గు దేవయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07, మన సాక్షి:**



మండలంలోని కోడెబండ తండాకి చెందిన లబ్ధిదారుల భూక్యా బిక్షం- రోజా నూతన ఇందిరమ్మ ఇళ్లను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మన మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చాము అని అన్నారు.. అతిత్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నాము అని అన్నారు..గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది అని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి ఆశీర్వాదాలు అందుకుంటున్నాము అని అన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కోర్టు భవనం స్థలం కేటాయించాలని ఎమ్మార్వోకి వినతి

**ఆమనగల్లు, ఏప్రిల్ 07, మన సాక్షి:**



ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో రెండవ సారి అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆమనగల్లు బార్ అసోసియేషన్ న్యాయ వాదులతో కలిసి మంగళవారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలు పూలమాలతో సత్కరించడం జరిగింది. ఆమనగల్లులో నూతన కోర్టు భవన నిర్మాణం గురించి అదే విధంగా సీనియర్ కోర్టు షాద్నగర్ నుండి మహేశ్వరం రావాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆమనగల్లులో కోర్టు భవనం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ఆమనగల్లు ఎమ్మార్వో ని కలిసి వినతి అందజేసి నట్లు వారు పేర్కొన్నారు. ఈ వినతి అందించిన వారిలో న్యాయవాదులు సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, ఉపాధ్యక్షులు శేఖర్,ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి మధు గౌడ్, కోశాధికారి మల్లేష్, గ్రంథాలయ కార్యదర్శి గణేష్ గౌడ్, క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ గౌడ్,సర్దార్ నాయక్ న్యాయవాదులు రామకృష్ణ, మల్లేష్, జగన్ గౌడ్,మధు గౌడ్, ప్రభు నాయక్,మహేశ్వర్, ఆమనగల్లు బార్ శ్రీశైలం మహేష్,లు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**శాలిగౌరారం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రబీ ధాన్యం కొనుగోలు సందర్భంగా ఎవరైనా రైతులకు ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బైరవుని బండలో శాసనసభ్యులు మందుల సామెల్ తో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలుకు గాను 408 ధాన్యం కొనుగోలు కేంద్రాల లక్ష్యంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన గ్రేడ్ "ఏ" ధాన్యానికి క్వింటాలుకు 2389/ రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ కు 2369 /- రూపాయల మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ సవ్యంగా జరిగేందుకుగాను తనతోపాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, సంబంధిత తహసిల్దార్లు, పౌరసరఫరాల అధికారులు నిరంతరం ధాన్యం సేకరణను పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. రబీ దాన్యం సేకరణకు సంబంధించి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు లేదా ధాన్యం దిగుమతి చేసుకునే విషయంలో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలు లేదా మిల్లర్ల వద్ద రైతులకు ఇబ్బందులు కలిగితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 కు ఫోన్ చేసి తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ యారాల అశోక్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి,తహసీల్దార్ బిట్ల వరప్రసాద్, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, ఏపీఎం పోలేపల్లి శంకర్, మండల పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ నరిగె నర్సింహా, సర్పంచులు గుజిలాల్ శేఖర్ బాబు,నరిగె యాదయ్య, సింగల్ విండో సీఈవో నిమ్మల ఆంజనేయులు, మార్కెటింగ్ ఎస్ సిఆర్పి దాసరి శాంత,కాంగ్రెస్ నాయకులు దండ అశోక్ రెడ్డి, చామల మహేందర్ రెడ్డి,ఐకేపీ,మార్కెట్ సిబ్బంది మండల అధికారులు, తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మికులకు ఉచిత విద్య, వైద్యం అందించాలి

**తుంగతుర్తి, ఏప్రిల్ 07, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధి లోని నాగారం మండలంలో ఈటూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. ఆదివారం నాగారం మండల పరిధిలోని మండల కేంద్రంలోని ఈటూరు గ్రామంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రెక్కల కష్టం నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని జబ్బు చేస్తే వైద్యం, వ్యవసాయ కార్మికుల పిల్లలు చదువుకోవడానికి విద్య అందుబాటులో లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. అంతకు ముందు గత మూడు సంవత్సరాలుగా నాగారం మండలంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం కార్యకలాపాల నివేదికను మండల కార్యదర్శి కడెం కుమార్ ప్రవేశపెట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దేవరకొండ యాదగిరి, గట్టు కాల్వ ఎల్లమ్మ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కడెం కుమార్, సిఐటియు మండల కన్వీనర్ గుడిపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శిగ శీను, చెన్నబోయిన వీరయ్య, నాగారం మండల నాయకులు కండె బిక్షం, తంగేళ్ల వెంకన్న పాల్గొన్నారు.

# మూల్యాంకన రేట్లు పెంచాలని నిరసన



**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**

రాష్ట్ర స్థాయిలో అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో అన్ని సంఘాల నాయకులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యుయేషన్ రేట్లు గత ఏడు సంవత్సరాలుగా రెమ్యూనరేషన్ పెంచడం లేదని , ఇంటర్ మీడియట్ వారితో సమానంగా పారితోషికం పెంచాలని, స్పాట్ ముగిసిన వెంటనే అట్టి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టెన్త్ స్పాట్ వాల్యూషన్ కేంద్రం దగ్గర మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో అన్ని యూనియన్ సంఘాల బాధ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ప్రతి జవాబు పత్రానికి ఇప్పుడొస్తున్న నామమాత్రపు రెమ్యునరేషన్ రెట్టింపు చేయాలని అలాగే స్పెషల్ అసిస్టెంట్ లకు ఇచ్చే వేతనం కూడా రెట్టింపు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డి ఏ లను విడుదల చేయాలని కోరారు,

అనంతరం డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు శీనయ్య , వెంకటేశ్వర్లు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీటీజాక్ , యి ఎస్ పీ సీ , జాక్టో నాయకులు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, యూటీ ఎఫ్ అధ్యక్షులు సోంబాబు, డి టి ఎఫ్ అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, ఎస్ టి యు అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు,టీఆర్టీఎఫ్ అధ్యక్షులు జహంగీర్ ,ఆర్ యు పి పి అధ్యక్షులు గుంటి సత్య నారాయణ , వివిధ సంఘాల నాయకులు చింతారెడ్డి రామలింగా రెడ్డి, ఆర్ లింగయ్య, వేణు, యాకయ్య, , ఆనంద భాస్కర్ ,తావిర్యా కోటేశ్వర్ రావు, సతీష్, నీరజ, మాధవి, అంజలి తో పాటు స్పాట్ లో ఉన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధితుల వద్దకే ఎఫ్ఐఆర్ నమోదు




**వెల్దండ,ఏప్రిల్ 06, మన సాక్షి:**

ప్రమాదం జరిగిన వెంటనే డయల్ 100 కి లేదా 112 లేదా మీకు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి కాల్ చేస్తే సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని సూచించారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ కార్యక్రమం జరుగున్నదని సీఐ రఘువీర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయలేని సందర్భాల్లో వారి ఇంటి వద్దనే సంఘటన వివరాలు ఫోన్ ద్వారా లేదా సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని వేగంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం. ఇలా వారికి త్వరగా న్యాయం అందించడమే లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా పోక్సో కేసులు, ఈవ్ టీజింగ్, తీవ్రమైన శారీరక నేరాలు, చైల్డ్ మ్యారేజ్, దొంగతనాలు, గృహ హింస, యాక్సిడెంట్ , చైల్డ్ లేబర్ యాక్ట్ ,పని ప్రదేశంలో హరాస్మెంట్ , మహిళలపై జరిగే ఏ విధమైన నేరాలపైన మహిళ పోలీస్ ఆఫీసర్ తో కలిసి వచ్చి వారి యొక్క ఫిర్యాదును స్వీకరించి న్యాయం చేసే విధంగా సహకరిస్తామని కాల్ చేసిన వెంటనే పోలీస్ వారు వేగంగా స్పందించి బాధితుల ఇంటి దగ్గరే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని తెలిపారు.ఒకవేళ మూగ చెవిటి కండ్లు లేని వాళ్ళ యొక్క ఫిర్యాదులను వారికి సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లను తీసుకొని వచ్చి వారి యొక్క ఫిర్యాదులను న్యాయం చేసే విధంగా చేస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారని తెలిపారు..

# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

## - సీపీ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని,ఏప్రిల్ 07,మన సాక్షి:**




నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ మేరకు మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధికారులతో సమన్వయం పాటించాలని సూచించారు. దొంగతనాల నివారణ, కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. ప గంజాయి, మత్తు పదార్థాలు, జూదం ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీఎ
ీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,

మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,సీఐలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు..!

## - డీఎస్పీ శ్రీనివాసరావు



**చింతపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**

గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే నేరాలు తగ్గుతాయని, దీంతో నేరస్థులను వెంటనే గుర్తించవచ్చని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని హోమంత లపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామానికి కొత్త వ్యక్తులు ఎవరు వస్తున్నారు, గ్రామంలో ఎవరు సంచరిస్తున్నారు అనే విషయాన్ని తెలుసుకోవడంతో పాటు ఏ వార్డులో ఏమి జరుగుతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ నుండి పరిశీలించవచ్చునున్నారు. ఇండ్లకు తాళాలు వేసి పొలం పనులకు, పెళ్లిళ్లకు ఇతర పనులపై గ్రామాలకు వెళ్తున్న వారిని పసిగట్టి గుర్తుతెలియని వ్యక్తులు పట్టపగలే ఇళ్లల్లో చొరబడి దోచుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు గ్రామంలో ఎంతో సద్వినియోగం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ముత్యాల రామ్మూర్తి, స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరు పేదలకు వరం



**కొడంగల్,ఏప్రిల్ 07,మన సాక్షి:**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం లోని చెన్నకేశవరెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం సీఎంఆర్ఎఫ్ , కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎనుముల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ప్రత్యక్ష అధికారి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు , బోడి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకట్రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కోటం రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాములు, జంగం వీరన్న,సర్పంచ్లు కూర రాజు, ప్రమోద్ రావు, నందరం రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ దస్తప్ప, మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ , వివిధ గ్రామ సర్పంచ్లు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది

ములుగు: తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు.
ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అందజేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లను తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పుడు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపాడుకుంటూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభుత్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసిన రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

# టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఘన స్వాగతం



**ఆమనగల్లు,ఏప్రిల్ 07, మన సాక్షి:**

నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి ఏఐసీసీ కార్యదర్శి,సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సవంత్ లకు మంగళవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఘన స్వాగతం లభించింది.మాజీ సర్పంచ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఎదురేగి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ం

# మేం చేస్తున్నదే చెబుతున్నాం..

హైదరాబాద్: కేరళ ముఖ్యమంత్రిగా పినరయి విజయన్ శకం ముగిసిపోయిందని, ఆయన వైదొలిగే సమయం ఆసన్నమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. పినరయి 120 నెలల పాలనా కాలం వైఫల్యానికి ప్రతీకగా నిలిచిందని దుయ్యబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏదైతే అభివృద్ధి చేస్తున్నదో.. అదే కేరళ ఎన్నికల ప్రచారంలో చెబుతున్నామని, అనుమానాలుంటే పినరయి విజయన్ తెలంగాణకు వచ్చి పరిశీలించుకోవచ్చని సూచించారు. కేరళలో ఎన్నికల ప్రచారంలో మంగళవారం పలు రోడ్‌షోలలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయన్‌పై విమర్శలు గుప్పించారు.
'కేరళలో పంచాయతీరాజ్ వ్యవస్థ విజయం సాధించింది. దానిని మేం అభినందిస్తున్నాం. ఈ వ్యవస్థ విజయం ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కరుణాకరన్, ఊమెన్ చాందీలది. మూడింట రెండొంతుల మెజారిటీతో మేం కేరళలో గెలవబోతున్నాం. ఊమెన్‌చాందీ తరహా పాలన అందిస్తాం. తెలంగాణలో మాదిరే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ నియామకాలు, స్వీయ ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం వంటివి కేరళలో అమలు చేస్తాం. పినరయి విజయన్‌తోపాటు కేరళ కమ్యూనిస్టు మహిళా నాయకులను నేను తెలంగాణకు ఆహ్వానిస్తున్నా. వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు మేం చేస్తాం. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి.. మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చు. ఎన్నికలు కేరళ, తెలంగాణ మధ్య కాదు.. యూడీఎఫ్.. ఎల్డీఎఫ్ మధ్య జరుగుతున్నాయి. విజయన్ నాకు రాసిన లేఖలో 2014-23 మధ్య విషయాలను ప్రస్తావించారు. ఆ కాలంలో పినరయి విజయన్ సన్నిహిత మిత్రుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. కేసీఆర్ హయాంలో తప్పులు జరిగినందునే.. తెలంగాణ ప్రజలు ఆయనను మార్చివేశారు. ఇప్పుడు విజయన్‌ను కేరళ ప్రజలు మార్చివేస్తారు. నరేంద్ర మోదీ.. విజయన్ మధ్య ఉన్న అవగాహనతోనే కేసులు, అరెస్టులు లేవు" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.


# అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

**గోదావరిఖని,ఏప్రిల్ 07,మన సాక్షి:**



అర్హులైన నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక జవహర్ నగర్‌లోని 54వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని అన్నారు. 54 డివిజన్ కార్పొరేటర్ ఎం డి ముస్తఫా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతి పెల్లి ఎల్లయ్యతో పాటు పలువురు కార్పోరేటర్లు, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం



న్యూఢిల్లీ: ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు.

# ధర్మారం అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ గా సతీష్ కుమార్..!

**ధర్మారం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



భారతరత్న డా బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవ కమిటీని మంగళవారం ధర్మారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రకటించారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా బొమ్మగాని సతీష్ కుమార్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ధర్మారం సర్పంచ్ ధ్యాగేటి రాజేశ్వరి, చేనెల్లి సాయి, జాడి రాజయ్య ముఖ్య సలహాదారులుగా ద్యాగేటి ఉదయ్ యాదవ్, దేవి రాజలింగు లను ప్రకటించారు. ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ లుగా దూడ తిరుపతి, ఎదుల్ల అంజయ్య, ఎండి బాబా, దేవి అజయ్, పిట్టల స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల మహేష్, కోశాధికారిగా సాగంటి కొండయ్య, సంయుక్త కార్యదర్శిగా దేవి లావణ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గసభులుగా బొల్లి సూర్యచరణ్, దేవి రాజేందర్, సోగాల వంశీకృష్ణ, దేవి అనుదీప్, బొల్లి సాయి వర్ధన్ ఎంపిక అయ్యారు.

# వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

న్యూఢిల్లీ:వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది.

# సేవే ధర్మం లైన్స్ క్లబ్ లక్ష్యం

**శివంపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



సేవే లైన్స్ క్లబ్, ధర్మం అని లైన్స్ క్లబ్ ఆఫ్ బాల్నగర్ ఈ లైట్ ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు శివంపేట మండలంలోని గంగాయి పల్లి గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై ప్రజలకు గ్రామస్తులకు విద్యార్థులకు ఆరోగ్యం పై చక్కటి అవగాహన చేసి చైతన్యపరిచారు. 99వ రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కూడా ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమం లైన్స్ క్లబ్ వాళ్లు నిర్వహించడం గొప్ప విషయం అని పలువురు అభినందించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ బాల్నగర్ ఈ లైట్ ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూకి పై అవగాహన కల్పించారు గంగాయపల్లి గ్రామాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు మరి గ్రామస్తులకు రోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వారికి ఉచితంగా నాణ్యమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రోగ్రాం చైర్మన్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన గ్రామస్తులు పెద్దలతో గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు గ్రామంలో పేదలకు రోగులకు ఉచితంగా 20080 మందికి వివిధ రకాల రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా తన ఆధ్వర్యంలో మందులు కూడా నాణ్యమైన మందులు రోగులకు పంపిణీ చేశారు. జెడ్పి లైన్స్ మహేందర్రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ నిర్వాహణలో ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం కొ చైర్మన్ దీపారాణి అధ్యక్షులు దేవరాజ్. డాక్టర్ తిరుపతి డిసి గోపీనాథ్ కృష్ణ ఖుషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్ లక్ష్మీ కాంతారావు సర్పంచ్ సాయిలు ఉప సర్పంచ్ తాటి పవన్ గుప్తా. ప్రభాకర్ ఉపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న జిట్టా మల్లేశం. మాజీ సర్పంచ్ బండారి శ్యామల వెంకటేశం పంచాయతీ సభ్యులు ఎండి హుస్సేన్ శేఖర్ బి నాగరాజు సిహెచ్ సత్యం శ్రవణ్ కుమార్ గౌడ్ బి చంద్రం తలారి నరసింహులు డి రవి గొల్ల కృష్ణయ్య. సుష్మ ఆసుపత్రి సిబ్బంది సంపత్ నర్సింగ్ శ్రీజ. విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్వీట్లు అరటి పండ్లు బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు రోగులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో భారీగా చేరికలు

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 07, మన సాక్షి :**



నారాయణపేట్ నియోజకవర్గం పరిధిలోని సాకలోని పల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు. తెలంగాణ జాగృతి పార్టీ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ సమక్షంలో సుమారు 75 మంది యువకులు, వార్డ్ మెంబర్లు తెలంగాణ జాగృతి లో చేరారు. జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ వారిని కండువాలు కాపీ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే పార్టీ అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. తెలంగాణ జాగృతి పార్టీని జిల్లాలో మరింత బలపరచాలన్నారు. నారాయణపేట్ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి నాయకులు సంకల్పూర్ చంద్రు,గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ జి. శ్రీనివాస్ కొత్తపల్లి మండలం గోకుల్ నగర్ మాజీ ఎంపీటీసీ, జాగృతి నాయకులు నీలి జనార్దన్, బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో..!





**వేములపల్లి, ఏప్రిల్ 07,మన సాక్షి:**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలంలో దాన్యం కొనుగోలు చేయాలని రైతులు అద్దంకి నార్కట్పల్లి రహదారిపై రాస్తారోకో చేశారు. వేములపల్లి మండలం శెట్టిపాలెం మిల్లుల దగ్గర మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడం లేదనడంతో రైతులందరూ కలిసి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నల్లగొండ రోడ్డు మీద రాస్తారోకో నిర్వహించినారు.

**రైస్ మిల్లర్లతో సమావేశం :**

రైస్ మిల్లర్లతో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, డిఎస్పి రాజశేఖర్ రాజు సమావేశం నిర్వహించారు. రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు,

రైస్ మిల్లర్లకు మధ్య సోమవారం జరిగిన వాగ్ వివాదం కారణంగా మిల్లర్లు కొనుగోలు నిలిపివేశారు. దాంతో రైతులు కొనుగోలు చేయాలని ఆందోళన నిర్వహించారు. కాగా అధికారులు, ప్రజా ప్రతినిధులు మిల్లర్లతో చర్చలు నిర్వహించగా మంగళవారం కొనుగోలు తిరిగి ప్రారంభమయ్యాయి.

## మృతి చెందిన ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**



నారాయణ పేట పట్టణంలో పనిచేస్తూ ఫయాజ్ ద్దీన్ పి ఆర్ టి యు సభ్యులుగా ఉండి అనారోగ్య కారణాల వల్ల ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులకు కౌసర్ బేగం, ఫసి యొద్దీన్ లకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. గోవిందా రాజ్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై. జనార్దన్ రెడ్డి చేతుల మీదుగా ఆ సంఘం సంక్షేమ నిధి నుండి వచ్చిన లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డి ఈ ఓ గోవిందరాజులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతూ ఉపా ధ్యాయ సమస్యలు పరిష్కా రం కోసం నిరంతరం కృషి చేస్తూ కష్టకాలంలో ఉపాధ్యాయల కుటుంబ సభ్య లకు ఆర్థిక సహాయాన్ని అందించటం అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల విద్యాధికారి బాలాజీ,ఎం డి ఎం ఇంచార్జి యాదయ్య శెట్టి, పట్టణ అధ్యక్షురాలు వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శి జహీరోద్దీన్, మండ లం అధ్యక్షులు ఎం. రఘువీ ర్, దామర్ గిద్ద అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి ,ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాల ఎచ్ ఎం హనీఫ్ సంఘం నాయకులు నరేష్, శ్రీనివాస్, అరవింద్, బాలాజీ, వెంకట్రాములు, నాజనీన్, సునీత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## తిరుమలలో భజన మండలివారి సంకీర్తనలు

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**



నారాయణపేట మండలం అయ్యవారిపల్లికి చెందిన భజన మండలి సభ్యులు ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ అఖండ హరినామ సంకీర్తనం వారి ఆహ్వానం మేరకు ఇటీవల తిరుమలకు వెళ్లి 15 మంది భజన మండలి సభ్యులు తిరుమలలో మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో భజనలు, సంకీర్తనలు పాడారు. భజన మండలి సభ్యులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ అఖండ హరినామ సంకీర్తనం వారి పిలుపుమేరకు అయ్యవారిపల్లి గ్రామం భజన మండలి సభ్యులు ప్రతి ఆరు నెలల ఒకసారి తిరుమల వెళ్లి భజనలు, సంకీర్తనలు చేస్తున్నట్లు వారు తెలిపారు. తిరుమలలో ఆ దేవదేవుని సన్నిధానంలో భజనలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి, ఆర్ చిన్నారెడ్డి, నర్సింలు, వెంకట్ రెడ్డి, ఆర్. రాములు బి. కృష్ణ తిప్పన్నా తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల స్థితిగతుల పై సిఐటియు సర్వే

**మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి:**



మిర్యాలగూడ పట్టణంలో గల రైస్ మిల్లులో పనిచేస్తున్న హమాలీ కార్మికుల స్థితిగతులపై సిఐటి యు ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు. సర్వేలో సిఐటియు నాయకులు మల్లేష్ గౌతమ్ రెడ్డి పట్టణంలోని పలు రైస్ మిల్లులు తిరిగి అందులో పని చేస్తున్న హమాలి కార్మికుల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు తమ కలిగే ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయించుకుంటున్నారని తమకు కనీసం ఈఎస్ఐ పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టు క్యాజువల్ అప్రెంటిస్ హోదాలను పనిచేస్తున్న కార్మికుల స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటి నాయకులు మాట్లాడుతూ మిల్లులో పనిచేసే వివిధ రకాలైన కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వడం లేదని వారి జీవితాలు అస్వస్థంగా ఉన్నాయని తెలిపారు. హమాలీ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఈఎస్ఐ పిఎఫ్ లాంటివి సౌకర్యాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. అనేక పోరా పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని యాజమాన్యాలు విస్మరించి కార్మికులతో 12 గంటలు పని చేయించుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని కోరారు. వలస కార్మికులకు ప్రభుత్వం ఇండ్లు ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నీతో పాటు పని చేస్తున్న మహిళా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో యజమాన్యాలు వెనుకడుతున్నాయని వీటన్నింటిని పరిష్కరి అయ్యేంతవరకు తమ సంస్థ ఆధ్వర్యంలో పోరాటాలు వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామ్మూర్తి,రవి నాయక్, మల్లయ్య,దేవయ్య, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా మిల్లర్లు సిఎంఆర్ బియ్యం ఇవ్వాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**




రైస్ మిల్లర్లు నిర్ణీత గడువు లోపు సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి సమర్పించాలని అదనపు కలెక్టర్ (రెవె న్యూ) శ్రీను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అదనపు కలెక్టర్ డిఎం సివిఎస్సి, రైస్ మిల్లర్లందరితో, డిటి సివిఎస్సితో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 20 25-26 కోసం సిఎంఆర్ డెలి వరీలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రబీ 20 25-26 కోసం వరిని కేటా యించడానికి బ్యాంక్ గ్యారెం టీలు, ఒప్పందాలను సమర్పించాలని అలాగే మిగిలిపోయిన గోనె సంచులను వెంటనే తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై సైదులు, సివిల్ సప్లై అధికారి బాల్ రాజ్, రైస్ మిల్లర్లు, తదిత రులు పాల్గొన్నారు.

## ముల్కపల్లి వద్ద ఘోర ప్రమాదం..!

**ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడి ఇద్దరు కూలీల మృతి**

**గుర్రంపోడు, ఏప్రిల్ 07,మన సాక్షి :**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని ముల్కపల్లి గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర ప్రమాదంలో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మరణించారు. విద్యుత్ స్తంభాలను తరలిస్తున్న ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి బోల్తా పడటమే ఈ ప్రమాదానికి కారణం. పోచంపల్లి గ్రామానికి చెందిన ఓ విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద అదే గ్రామానికి చెందిన ఈదుల సత్యనారాయణ (45), బోంత సైదులు (43) కొంతకాలంగా కూలీలుగా పనిచేస్తున్నారు. వీరిద్దరూ రోజువారీ పనుల్లో భాగంగా పోచంపల్లి సబ్ స్టేషన్ నుండి ఏడు విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్పై లోడ్ చేసుకుని కాల్వపల్లికి బయలుదేరారు. ప్రయాణ సమయంలో ట్రాలీలోని స్తంభాలు ఒక పక్కకు జరుగుతుండటంతో కూలీలు కేకలు వేశారు. అది గమనించిన డ్రైవర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో ట్రాలీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ క్రమంలో ట్రాలీలో ఉన్న భారీ విద్యుత్ స్తంభాలు వీరిపై పడటంతో, తీవ్ర గాయాలైన సత్యనారాయణ, సైదులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ, అప్పటికే వారు మృతి చెందారు. మృతులిద్దరికీ ఒక కుమారుడు, ఒక కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో పోచంపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న దేవరకొండ డీఎస్పీ శ్రీనివాస్ రావు, మల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ వెంకన్నలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. మృతుల భార్యల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 07, మన సాక్షి:**

పట్టణంలోని 25వ వార్డుకు చెందిన ముత్తినేని శంకర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 32000 రూపాయల చెక్కును మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపద సమయంలో వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని నాగ మల్లయ్య,దేప సైదిరెడ్డి, యశ్వంత్, శ్రీనివాస్,రాథోడ్,బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి బాధ్యతలు మరింత పెరగడానికి సూచిక

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 07, మన సాక్షి :**



ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలు అందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవం,మర్యాదలు మరింత పెరుగుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. పోలీసు సేవలు కేవలం విధి నిర్వర్తనకే పరిమితం కాకుం డా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్య క్రమంలో డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరో లో మహిళా కానిస్టేబుల్గా విధులు నిర్వ హిస్తున్న శ్రీదేవి ఇటీవల హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆమెను అభినందించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ తన చేతుల మీదుగా శ్రీదేవికి హెడ్ కానిస్టేబుల్ హోదాకు సంబంధించిన పట్టీలు అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరింత పెరగడానికి సూచిక అని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. విధి నిర్వహణలో ఉత్త మ పనితీరు కనబరిస్తే మరి న్ని అవకాశాలు, గుర్తింపు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఆర్ బి డిఎస్పీ మహేష్, డిసిఆర్ బి ఎస్సై సునీత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఆర్.సి వెంటనే ప్రకటించాలి

**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



గత ఎనిమిది ఏళ్ళుగా ఉపాధ్యాయులకు పదో తరగతి మూల్యంకనంలో రెమ్యునరైజేషన్ ను పెంచడం లేదని తక్షణమే రెమ్యూనరైజేషన్ ను పెంచి, కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని బిసి టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం భాష్యం జూనియర్ కళాశాల వద్ద బిసి టియు రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి గౌడ అధ్యక్షతన బిసిటియు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బెల్లంకొండ సైదులు, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల దేవరాజు, కోశాధికారిగా మండవ సైదులు, గౌరవ అధ్యక్షులుగా పోతురాజు నరసయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 90 శాతం కు పైగా బహుజన విద్యార్థులు చదువుతున్నారని మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేసేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు కొత్త పి ఆర్ సిని ప్రకటించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం జాప్యం చేయకుండా వెంటనే పెండింగ్ డిఏలను విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొన్నె శంకర్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరమణ, బి, శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు లింగాల రవి గౌడ్, మన్నూరి నాగన్న, దొంగర మహేష్, నిమ్మల శ్రీనివాస్,బైరు వీరస్వామి, బిసిటియు నాయకులు అల్లాడి సత్యనారాయణ, సురభి శ్రీధర్, రాచకొండ నాగయ్య,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**తుంగతుర్తి,ఏప్రిల్ 07, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం లోనిభైరవుని బండ గ్రామంలో పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ఆర్థికంగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామంలో అభివృద్ధి చెందేందుకు మరియు ప్రజలు అందిస్తున్న సేవలను పెంపొందించే దిశగా ఆవిష్కృతమైన విధానాలను సజీవంగా చూపుతుంది. అందరికి సంబంధించిన అభివృద్ధి పనులకు మద్దతుగా ప్రజలందరూ కృషి చేయాలని నాయకులు ప్రోత్సాహించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా ఉన్న పేద ప్రజలకు కావలసిన సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనకాడకుండా అమలు చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో అర్వపల్లి మండల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు ఆరోగ్యానికి కావాల్సిన వైద్య సదుపాయాలతో పాటు, మెరుగైన మందులకు కావలసిన ఆర్థిక సహాయాన్ని , ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన, 19 మందికి ఆరు లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటిపాముల జలంధర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, నిద్ర సంపత్ నాయుడు, పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**హాలియా,మార్చి 07,మన సాక్షి:**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హాలియా పట్టణంలో మంగళవారం ఉదయం హాలియా పురపాలక సంఘం ఆధ్వర్యంలో శ్రీ తులసి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో 2 కె రన్ నిర్వహించారు. శ్రీ తులసి హాస్పిటల్ సాగర్ రోడ్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.మున్సిపల్ సిబ్బంది చేస్తున్న వైద్య పరీక్షలను స్వయానా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శ్రీ తులసి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం అభినందనీయం అని, మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కమిషనర్, హాస్పటల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎప్పటికి అప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య రక్షణకై వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,ఆరోగ్యం దెబ్బతింటే కోలుకోవడం కష్టమని, నేటి నుంచి ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి రేపటి సంతోషానికి పునాది వేయండి అని అన్నారు.ఈ కార్యక్రమం లొ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణగౌడ్,కమిషనర్ రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు, కౌన్సిలర్ల సలహాదారులు,శ్రీతులసి హాస్పిటల్ యాజమాన్యం,సిబ్బంది,మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్స్ జనరల్ ఫిజీషియన్ గుండె మరియు డయాబిటిస్, ఎముకల స్పెషలిస్ట్ లు పాల్గొని వైద్య పరీక్షలు చేసి, ఉచిత మందులు అందజేశారు.

# కీతవారిగూడెం హైస్కూల్లో బడిబాట కార్యక్రమం

**గరిడేపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం సువర్ణ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఈ, కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వసతులు గురించి విద్యా విధానం గురించి విద్యా బోధనకు గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని విద్యార్థులు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ చిత్తలూరి వీరస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దొంగరి రాజ్యలక్ష్మి,వార్డు సభ్యులు,ముత్తినేని హరిబాబు, దొంగరి బిక్షమయ్య విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

## అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను వేగవంతం చేయాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు ఆదేశించారు. మంగళవారం బాలాజీ గ్రాండ్ బ్యాకేట్ హాల్ లో మిషన్ భగీరథ,పబ్లిక్ హెల్త్, మున్సిపల్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఆర్డబ్ల్యూఎస్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న విలీన గ్రామాలలోని వార్డులలో ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు.గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న వార్డులలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఇలు క్షేత్ర స్థాయిలో తిరిగి త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలని అన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలనీ తవ్విన గోతులను వెంటనే పూడ్చి, రోడ్లను యథాస్థితికి తీసుకురావాలని. పనులపై ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దేవాలయం పునరుద్ధరణ పనుల త్వరలో ప్రారంభం

**శాలిగౌరారం,ఏప్రిల్ 07,మన సాక్షి:**



నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఆకారం గ్రామంలో చోళుల కాలం నాటి సుమారు 800 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన సూర్య దేవాలయం పునరుద్ధరణ, అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు విశ్వ హిందూ పరిషత్ నకిరేకల్-- కేతెపల్లి-- శాలిగౌరారం మండలాల ప్రఖండ అధ్యక్షుడు పైళ్ల వీరమన్మథ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ వాస్తు ప్లానర్,బిల్డర్ జూపల్లి రవీందర్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డి సహకారంతో ఈ చారిత్రక సూర్య దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే పునరుద్ధరణ పనులను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇటీవల దేవాలయాన్ని సందర్శించిన సందర్భంగా, శివాలయం అభివృద్ధి కోసం జూపల్లి రవీందర్ రూ. 25,000 ఆర్థిక సహాయం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు.అలాగే సూర్య దేవాలయం అభివృద్ధికి సహకరిస్తున్న జూపల్లి రవీందర్ , జి. కరుణాకర్ రెడ్డిని అభినందించారు.

# సాదా బైనామ దరఖాస్తుల పరిశీలన

**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



మండలంలో భూముల పట్టా పరిశీలనకు వచ్చిన దరఖాస్తుల వివరాలను ఇప్పటివరకు పరిశీలించిన దరఖాస్తులను పరిశీలించి మిగిలిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు అన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రివ్యూ నిర్వహించారు. 4324 దరఖాస్తులు రాగా ఇప్పటివరకు 37 90 దరఖాస్తులను పరిశీలించినట్లు తెలిపారు. మిగతా 535 దరఖాస్తులు కూడా, ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల నిబంధనలకు లోబడి పరిశీలించాలని అన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సాదా బైనమా దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భాషాపాక శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ అశ్విని, రెవెన్యూ అధికారులు, రామరాజు జలంధర్ రావు, వెంకటరెడ్డి, ప్రసన్న, జిపిఓలు అజయ్, సంతోష్ రెడ్డి, దేవేందర్, రెవిన్యూ సిబ్బంది, మల్లేశ్వరి,సరిత,కడారి రాములమ్మ, ఆసియా, ఇబ్రహీం, సందీప్, ఆగేష్ రమేష్ సోమేశ్ సువర్ణ పాల్గొన్నారు.



# ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభలు

**నల్లగొండ, ఏప్రిల్ 7,మన సాక్షి**

ప్రజానాట్యమండలి జిల్లా 8వ మహాసభ జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ భవనంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో ప్రజానాట్యమండలి కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి కార్యదర్శులు వర్గ సభ్యులు ఆమనగంటి ఐలయ్య చింతల విజయ అధ్యక్షతన జరిగింది. మహాసభ కి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్య మండలి కళకళ కోసం కాదు కళ ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకం పోరాట ఆయుధం గ మలచుకొని ప్రజల చైతన్యం కోసం నిరంతరం పాటయి ఆటై ముందుకు సాగుతుంది. ప్రజానాట్యమండలని ఈ సందర్భంగా వారున్నారు.ఈ కార్యక్రమంలో కెవిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారి గోవర్ధన్, ఎం జె వినోద్ కుమార్, ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు మాద సైదులు పుట్టల సైదులు సహాయ కార్యదర్శి పల్లె ప్రసాద్ బట్టు రామచంద్రం రామచంద్రం జిల్లా కమిటీ సభ్యులు చిలుకూరు బిక్షం ఏర్పుల కవిత గోగు అంజయ్య అమలాపురం సుమలత పోలేని నరేష్ దండు శంకర్ దండు సాయి పగిల్ల యాదయ్య రమణ జిట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె నోటీస్



**పెన్ పహాడ్,ఏప్రిల్ 07,మన సాక్షి:**

మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు ఈ నెల 23 నుంచి నిరవధిక సమ్మె చేయుట గురించి మండల వైద్యాధికారి రాజేష్ నాయక్ కు సమ్మె నోటీసు అందజేసినారు ఈ సందర్భంగా మండల ఆశా వర్కర్ల అధ్యక్షురాలు నకిరేకంటి కవిత మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆశా వర్కర్ల జీతాలు 18 ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నేటికీ నెరవేర్చకపోవడంతో ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేయుటకు సిద్ధమైనట్టు ఆమె తెలిపినారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములో ఆరు నెలలు అయినా ఆశా వర్కర్ల కు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం విడ్డూరకరమని ఆమె అన్నారు శ్రమకు తగిన వేతనం అందించాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని హామీ సమ్మె నోటీసులు కోరినారు. 10 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్, నెలకు 18 వేల వేతనం అందించాలని, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల వైద్యాధికారికి సమర్పించినారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు నకిరేకంటి కవిత, ఇరుగు త్రివేణి, మామిడి లక్ష్మి, గోవర్ధనమ్మ , వెంకటరమణ, నాగమణి, ఇందిరమ్మ, దుర్గమ్మ , రమాదేవి, గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# 60 ఫీట్ల రోడ్డులో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట..!

**- ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం**

**సూర్యాపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



సూర్యాపేట పట్టణంలోని స్థానిక 60 ఫీట్ల రోడ్డులో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా త్రిబుల్ రైడింగ్ చేస్తూ, పదవ తరగతి పరీక్ష కేంద్రాల రోడ్డులో నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న మైనర్లపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు.త్రిబుల్ రైడింగ్ చేస్తూ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన మైనర్లను కానిస్టేబుల్ అప్సర్ ఖాన్ వెంటాడి పట్టుకున్నారు. అనంతరం వారిని ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఎదుట హాజరుపరచగా, వారికి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు, ప్రజలు సురక్షితంగా ఉండేలా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనలపై భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

# మిల్లర్ల,దళారీల దోపిడీకి గురవుతున్న రైతులు..!

**గరిడేపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**




నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఎండనక వాననక రేయింబవుళ్ళు కష్టపడి పంట పండించి మిల్లర్ల దగ్గరకి దాన్యం అమ్ముకోవడం కోసం రైతులు వెళ్తే,ధాన్యం కొనుగోలు చేయకపోగా వారిని బిచ్చగాళ్ల కంటే హీనంగా హీనంగా చూస్తూ, ఇక్కడ నుండి వెళ్ళమని కసురుకుంటున్నారని, వారికి నచ్చిన విధంగా రోజుకో ధరను నిర్ణయిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారని, అయినా ఈ ప్రభుత్వానికి గానీ, ప్రభుత్వ అధికారులకు కానీ, ఏమీ పట్టనట్లుగా,చోద్యం చూస్తున్నారు తప్ప, రైతులకు అండగా నిలవడం లేదని ఇది చాలా దుర్మార్గం అని సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో జరిగిన సిపిఐ గ్రామ కమిటీసమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈ వేసంగి పంట చేతికి రావడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, అనేక రకాల తెగులు వచ్చినాకూడా ఎప్పటికప్పుడు క్రిమిసంహారక మందులను తెచ్చుకొని తెగుళ్ల బారి నుండి పొలాలను కాపాడుకొని పంట పండించి అమ్ముకొనటానికి వస్తే మిల్లర్లు, దళారీలు దోపిడీ చేస్తున్నారే తప్ప గిట్టుబాటు ధర ఇవ్వటం లేదని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, కట్ట నరసింహారావు, పోకల నరసింహారావు, గోధుముల ఈశ్వర చారి,షేక్ నబిసాహెబ్, గోధుమల వెంకటేశ్వర్లు, అచ్చయ్య,షేక్ పీరిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

**అర్వపల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



ప్రజలందరూ ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ మితమైన సమతుల్య ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని మండల వైద్యాధికారి భూక్య నగేష్ నాయక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. నిద్రలేమి మానసిక ఒత్తిడి శారీరక శ్రమ లేకపోవడం , ఆహార నియమాలు పాటించకపోవడం తో అనారోగ్యం బారిన పడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బుచ్చి నాయక్, హెల్త్ సూపర్వైజర్ లలిత ఏఎన్ఎం లు, ప్రసాద్, జ్యోతి, నాగరాణి , కళమ్మ అనూష, నీరజ, ఆశ కార్యకర్తలు, అరుణ స్వరూప, శైలజ , పద్మా ,నాగమ్మ, జయమ్మ, పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తుంగతుర్తి,ఏప్రిల్ 07, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని రైతు సేవా సహకార సంఘ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతి గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ప్రారంభం చేసి రైతులకు అందుబాటులో రైతు సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించమన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వం అందించే నాణ్యమైన ధర పొందాలని ఎమ్మెల్యే అన్నారు కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సత్యం తాసిల్దార్ దయానందం ఎంపీడీవో సురేష్ కుమార్ వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు సిడిపిఓ శ్రీజ పలు మండలాల సిడిపిఓలు అంగన్వాడీ టీచర్లు. కోపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఎస్.కె బడే సాబ్ సొసైటీ సీఈవో యాదగిరి తుంగతుర్తి సింగరేణి మాజీ చైర్మన్ గుడిపాటి సైదులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న అదేవిధంగా పలు మండలాల మండల శాఖ అధ్యక్షులు నాగారం మండల అధ్యక్షులు తోడ్సు లింగయ్య జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడు సత్యం మద్దిరాల మండల అధ్యక్షుడు అవిలమల్లు నూతనకల్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పలువురు పలు గ్రామాల సర్పంచులుతుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు దేవాలయ చైర్మన్ ఎలగందుల సంజీవ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్.యూత్ కాంగ్రెస్ నాయకులు కొండరాజు అనిల్ మల్లేష్ బికోజి భాస్కర్ పలు గ్రామాల సర్పంచులు మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వావిల్లపల్లిలో వారాంతపు సంత (అంగడి) వేలం పాట



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 07,మన సాక్షి:**

సంస్థాన్ నారాయణపూరం మండలంలోని వావిల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి శనివారం రోజున నిర్వహించే ఆవులు,మేకలు,కూరగాయలు,చిరు దుకాణాల వారాంతపు సంత(అంగడి) వేలంపాట గురువారం రోజున అనగా తేదీ 09 ఏప్రిల్ 2026 ఉదయం 11:30 గంటలకు మండల పంచాయతీ అధికారి కే నరసింహారావు,సర్పంచ్ అయితరాజు సరళ చంద్రయ్య ల అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని,కావున వేలం పాటలో పాల్గొనేవారు ఇరవై ఐదు వేల రూపాయలు (25,000/-) డిపాజిట్ గా గ్రామపంచాయతీ యందు చెల్లించి రసీదు తీసుకోగలరు.డిపాజిట్ చెల్లించిన వారిని మాత్రమే వేలంపాటలో అనుమతించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి జి.సువర్ణ తెలిపారు.

# ఐకెపి సెంటర్లను తీసుకువచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం..!

**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 07, మన సాక్షి:**



రైతులు దళారి చేతిలో మోసపోవద్దని ఐకెపి సెంటర్లను తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం ఏఎల్ఎఫ్ మెప్మా ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని రాయినిగూడెం 1,2, పిల్లలమర్రి 1,2, ఐకెపి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు గిట్టుబాటు ధర పొందాలి అంటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తెలిపారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో తేమ కొలిచే యంత్రాలు, తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు వంటి అవసరమైన సౌకర్యాలు సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎల్గూరి ఇందిర వీరయ్య, కోడి నాగరాజు, వెంకటి శేఖర్ రెడ్డి,కుంభం రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కోతి గోపాల్ రెడ్డి, కోడి శివ, పందిరి మల్లేష్ గౌడ్,కరీం, ఎలగబోయిన మధు, చిలుక ఆనంద్, చందా సైదులు సయ్యద్ సాదక్, సురేష్, వెంకట్ లాల్, సైదులు, కృష్ణయ్య, కొండ వెంకన్న, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, ఏడిఎంసి వసంత్ కుమార్, రేణుక, టిఎంసి శ్వేత, సి ఓ లు సువర్ణ, ఉమారాణి, పిల్లలమర్రి ఐకెపి నిర్వాహకులు కాంసెట్టి సోమమ్మ, బట్టు లక్ష్మి, హేమలత, ఆర్ పి కోట్ల మంజుల, బోడ సునిత, చెరుకుపల్లి వెంకట లాల్ సుజాత, అనిత చెరుకుపల్లి ఎల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**తుంగతుర్తి,ఏప్రిల్ 07, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలోని ఐసిడిఎస్ అంగన్వాడి మహిళా టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీలను బలోపేతం చేయడానికి నియోజకవర్గంలో ప్రతి మండలంలోని అంగన్వాడి సూపర్వైజర్లకు టీచర్లకు శరవాణిల పంపిణీ సెల్లులో పంపిణీకి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మందుల సామిల్ పాల్గొని వారిని ఉద్దేశించి ప్రసంగించారు మహిళలు చిన్నారుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలకు పౌష్టికాహారంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మధ్యాహ్న భోజనం కూడా అక్కడనే వారికి ఇస్తూ ఆటపాటలతో నర్సరీ పిల్లలను కూడా మీ పాఠశాలలో మంచి నైపుణ్యంతో పాఠాలు నేర్పే ఆటపాటలతో ఎన్నో వసతులు కల్పిస్తూ డిజిటల్ సేవలో మరింత అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం కావడంతో పాటు సమాచార మార్పిడి సులభతరం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల సిడిపిఓలు అంగన్ టీచర్లు సూపర్వైజర్లు పలు మండలాల్లోని అంగన్వాడి మహిళలు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**శివంపేట,ఏప్రిల్ 07,మన సాక్షి:**



లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని లైన్స్ క్లబ్ ఆఫ్ బాల్ నగర్ చైర్మన్ డాక్టర్ వి సుబ్రహ్మణ్యం అన్నారు. శివంపేట మండలంలోని. గంగయ్య పల్లి గ్రామంలో మంగళవారం నాడు లైన్స్ క్లబ్ ఆఫ్ బాల్నగర్ ఈ లైట్ ప్రోగ్రాం చైర్మన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.తన తల్లిదండ్రులైన స్వర్గీయ గంగాబాయ్ లింగోజి జ్ఞాపకార్థం శిబిరం నిర్వహించి ఉచితంగా గ్రామ కి చెందిన రోగులకు విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా నాణ్యమైన మందులను వారి ఆధ్వర్యంలో. వారి వారి జ్ఞాపకార్థం గ్రామస్తులకు పెద్దలకు ఉపాధ్యాయులకు మహిళా అధికారులకు స్వామీ సేవ చేస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు అందజేసి శాలువులతో వారిని ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి సుబ్రహ్మణ్యం కో చైర్మన్ దీపారాణి అధ్యక్షులు దేవరాజు డాక్టర్ సుబ్రమణ్యం డాక్టర్ తిరుపతి డిసి గోపీనాథ్ జిట్టా కృష్ణ లైన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ వి సుబ్రహ్మణ్యం ఖుషి విజ్ఞాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆర్ లక్ష్మి కాంతారావు. ఉప సర్పంచ్ పవన్ గుప్తా జిట్టా కృష్ణ ఉపాధ్యాయులు లక్ష్మీప్రసన్న జిట్ట మల్లేశం. గ్రామ పంచాయతీ సభ్యులు ఎండి హుస్సేన్ శేఖర్ బి నాగరాజు సిహెచ్ సత్యం శ్రవణ్ కుమార్ గౌడ్ బి చంద్రం తలారి నర్సింలు డి రవి గొల్ల కృష్ణయ్య సుష్మ ఆస్పత్రి సిబ్బంది సంపత్ నర్సింగ్ గ్రామస్తులు రోగులు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నేత బి.టి. రణదివె ఆశయాలను కొనసాగిద్దాం..!

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 07, మన సాక్షి :**



భారత కార్మిక వర్గ పోరాట యోధుడు, సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బి.టి. రణదివె 36 వ వర్ధంతినీ మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరాజ్, బండమీది బలరామ్ బి.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.టి. రణదివె కేవలం ఒక నాయకుడే కాదు, కార్మిక వర్గానికి ఒక సిద్ధాంతకర్త అని, దేశంలో కార్మిక హక్కుల కోసం, దోపిడీ లేని సమాజం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదనీ, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జోషి, జిల్లా కమిటీ సభ్యులు కాశీనాథ్, నరహరి పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం

**శంకర్‌పల్లి,ఏప్రిల్ 07,మన సాక్షి:**



విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ చాలా అవసరం అని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం తెలిపారు. మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో తల్లిదండ్రుల ప్రాధాన్యతను విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను చదివిస్తూ మంచి భవిష్యత్తును తమ పిల్లలకు ప్రసాదిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరుకున్నారని స్కూల్ యాజమాన్యం పేర్కొంది. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పూలతో పాదాభిషేకం చేయగా తల్లిదండ్రులు వారిని దీవించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం వెంకట్, జోనల్ కోఆర్డినేటర్ స్వామి, వీరమని, పూజ, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, డీన్ అజయ్, ఏవో చంద్రశేఖర్, ఇన్చార్జులు రాధిక, స్వాతి, అనిస, రాజశేఖర్, మాలతి, ఆస్మా, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**వెల్దండ,ఏప్రిల్ 07,మన సాక్షి :**



గ్రామంలోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని చూసి చలించిపోయిన సర్పంచ్ పారిశుద్ధ్య సిబ్బందికి సహాయంగా తానే స్వయంగా మురికి కాల్వలను శుభ్రం చేసిన సంఘటన పోతేపల్లి లో చోటుచేసుకుంది.మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ సర్పంచ్,రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ళ కొండల్ యాదవ్ అపరిశుభ్రంగా ఉన్న మురుగు కాలువలను శుభ్రపరిచారు. నూతనంగా ఏర్పాటుచేసిన అండర్ డ్రైనేజీకి అనుసంధానం చేసే భాగంలో అడ్డుగా ఉన్న మురుగును తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికులకు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ..గ్రామంలో నెలకొన్న సమస్యలను క్రమానుగతంగా పరిష్కరిస్తామని చెప్పారు.

# కేజీబీవీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**వెల్దండ,ఏప్రిల్ 06,మన సాక్షి:**



వెల్దండ కస్తూర్బా బాలికల పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి విద్యార్థినికి హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.వైద్యులు డాక్టర్ సింధు, డాక్టర్ రమణకుమార్, డాక్టర్ కవిత. ప్రిన్సిపాల్ శ్రవంతి,పర్యవేక్షకులు మురళి కృష్ణ.సిబ్బంది ఫార్మసీ ఆఫీసర్ పుష్ప, ఆరోగ్య కార్యకర్త, అనవరీ బేగం,లక్ష్మి కళ, ఆశ కార్యకర్త పద్మ పాల్గొన్నారు.ఈ శిబిరం ద్వారా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యురాలు వివరించారు.

# పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

**వెల్దండ ఏప్రిల్ 06,మన సాక్షి :**



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనకు శాలు వాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఆయనతోపాటు రాష్ట్రానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ చల్లా వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సర్పంచ్ భాగ్యమ్మ ఫూల్ ల్ సింగ్ నాయక్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.